**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘం నిర్ణయము కొరకు ది.22-01-2021న**

**శుక్రవారం ఉదయం గం.11-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

1/134- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో మొత్తము 64 శానిటరీ డివిజన్లు కలవు. ప్రతి నిత్యము సదరు డివిజన్ల యందు ఉదయం మరియు సాయంత్రం యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించబడుచున్నది. సదరు దోమల నివారణ కొరకు యం.ఎల్.ఆయిల్ అవసరమైయున్నది. మలేరియా స్టోర్స్ నందు కేవలం 2,450 లీటర్ల యం.ఎల్.ఆయిల్ మాత్రమే నిల్వయున్నది. సదరు నిల్వ కేవలం 31-01-2021 వరకు మాత్రమే సరిపోవును. కావున అత్యవసరంగా 20,000 లీటర్లు యం.ఎల్. ఆయిల్ కొనుగోలు చేయుటకు కొటేషన్లు స్వీకరించగా, సదరు కొటేషన్ల యందు మెస్సర్స్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ తాడేపల్లి, గుంటూరు జిల్లా వారు తక్కువ ధర నమోదు చేసియున్నారు. కంపారిటివ్ స్టేట్ మెంటు ఈ క్రింది విధముగా ఉన్నది.

| వరుస సెం. | వివరము | అవసరమైన లీటర్లు | మెస్సర్స్ ఇండియస్ ఆయిల్ కార్పోరేషస్ లిమిటెడ్ వారు నమోదు చేసిన ధర లీటరునకు రూ.లు. | మెస్సర్స్ భారత్ పెట్రోలియం కార్పోరేషస్ లిమిటెడ్ వారు నమోదు చేసిన ధర లీటరునకు రూ.లు. | మెస్సర్స్ రాజ శేఖర్ ఫరమ్ 10 C డీలర్ నమోదు చేసిన ధర లీటరునకు రూ.లు. | మెస్సర్స్ నారాయణ ప్రసాద్ ఫరమ్ 10 C డీలర్ నమోదు చేసిన ధర లీటరునకు రూ.లు. |
|---|---|---|---|---|---|---|
| 1 | యం.ఎల్. ఆయిల్ | 20,000 లీటర్లు | రూ.80-24పై అన్ని పన్నులతో కలుపుకొని | రూ.88-50పై అన్ని పన్నులతో కలుపుకొని | రూ.88-50పై అన్ని పన్నులతో కలుపుకొని | రూ.86-14పై అన్ని పన్నులతో కలుపుకొని |

పైన తెలిపిన కంపారిటివ్ స్టేట్ మెంటు ప్రకారం మెస్సర్స్ ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ తాడేపల్లి, గుంటూరు జిల్లా వారు మిగిలిన ఫరముల కన్నా తక్కువ ధర లీటరునకు రూ.80-24 పైసలు అన్ని పన్నులతో కలుపుకొని నమోదు చేసియున్నారు. సదరు యం.ఎల్.ఆయిల్ బహిరంగ మార్కెట్ల యందు దొరకదు. కేవలం ప్రభుత్వ రంగ ఆయిల్ సంస్థల యందు మాత్రమే యం.ఎల్.ఆయిల్ దొరుకును.

కావున సదరు 20,000 లీటర్లు అత్యవసరమైనందున మరియు సదరు 20,000 లీటర్లు యం.ఎల్ ఆయిల్ మెస్సర్స్ ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ తాడేపల్లి, గుంటూరు జిల్లా వారి నుండి కొనుగోలు చేయుటకు గాను అందులకు అగు వ్యయం రూ.16,04,800/-లు (అక్షరాల పదహారు లక్షల నాలుగు వేల ఎనిమిది వందల రూపాయలు) మాత్రమే మంజూరు చేయవలసినదిగా (20,000 లీటర్లు x రూ.80-24 పైసలు =16,04,800) మరియు సదరు మొత్తమును ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ గుంటూరు వారికి అడ్వాన్సుగా చెల్లించుటకు గాను స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎఫ్ 4-121975/2020)

2/135- ప్రస్తుతము విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నందు కంప్యూటర్ హార్డు వేర్ మరమ్మత్తుల నిమిత్తము M/s.Cache Peripherals, సికింద్రాబాద్ (ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సేవలు గతంలో గుర్తించాయి). దీనిని వారికి వార్షిక నిర్వహణ కాంట్రాక్టు (AMC) బాధ్యతలో భాగంగా ఈ కార్యాలయము నందు నియమించటం జరిగినది.

సదరు సంస్థ ఈ కార్యాలయమునకు సంబంధించిన సిస్టమ్స్, నెట్ వర్క్ ఐటి పెరిఫెరల్స్ మరియు డేటాబేస్ అడ్మినిస్ట్రేషన్ సర్వీసెస్ మొదలైన వాటికి సంబంధించిన మొత్తం పనులను నిర్వహిస్తుంది. సదరు సంస్థ ఇద్దరు రెసిడెంట్ సర్వీస్ సపోర్ట్ సిబ్బందిని ఈ ఆఫీస్ నందు అందుబాటులో ఉంచారు. ప్రస్తుత వార్షిక నిర్వహణ ఒప్పంద కాలం 22-07-2020 నాటికి ముగిసినది.

ఈ కార్యాలయమునకు సంబంధించిన కంప్యూటర్ నెట్ వర్క్, ఐటి పెరిఫెరల్స్ మరియు డేటాబేస్ అడ్మినిస్ట్రేషన్ సర్వీసెస్ మరియు సంబంధిత సాంకేతికపరమైన అంశముల వార్షిక నిర్వహణ ఒప్పందకాలం ముగిసినందున కొత్తగా తాజా టెండర్లను ప్రస్తుతము ఉన్న నిబంధనలు మరియు అవసరముల ప్రకారముగా కొత్తగా ఆహ్వానించుటకు గాను నిర్ణయం తీసుకోవటం జరిగినది.

M/s.Cache Peripherals, సికింద్రాబాద్ వారి వార్షిక నిర్వహణ కాలము ముగిసినందున మరియు క్రొత్తగా వార్షిక నిర్వహణకు గాను ఈ కార్యాలయం తాజా టెండర్లను ఆహ్వానించుటకు తగిన చర్యలు ఇంకను పురోగతిలో ఉన్నందున మరియు పైన తెలిపిన సేవలు అనివార్యమైనందున, ఈ కార్యాలయం కొత్త టెండర్లను ఖరారు చేయు వరకు ప్రస్తుతము వార్షిక నిర్వహణ చేయుచున్న సంస్థ అనగా M/s.Cache Peripherals, సికింద్రాబాద్ వారి సేవలను అందించుటకు గాను మరియు ప్రస్తుత రేటు, నిబంధనలు మరియు షరతుల ప్రకారం వారి సేవలను కొనసాగించుటకును మరియు వారి యొక్క సేవలను ఏ విధమైన నోటీసు జారీ చేయకుండా నిలిపివేయు హక్కును కలిగి వుండి కొత్తగా కంప్యూటర్ హార్డు వేర్ మరమ్మత్తుల కొరకు ఆహ్వానించబోవు టెండర్ ఖరారు వరకు సదరు M/s.Cache Peripherals, సికింద్రాబాద్ వారిని మరి కొంతకాలము ప్రత్యామ్నాయ ఏర్పాటులో భాగంగా వారి సేవలను కొనసాగించుటకునున్నూ మరియు అందుపై సదరు ఏజన్సీకి త్రైమాసికానికి రూ.1,74,074/- చెల్లించవలసియున్నందున ది.22-07-2020 నుండి అనగా టెండర్ కాల పరిమితి ముగిసిన తేదీ నుండి క్రొత్త టెండరు ప్రక్రియ ఖరారు మరియు అమలు తేదీ వరకు మొత్తం నెలకు సుమారు రూ.58,025/- సదరు సంస్థకు చెల్లించవలసి వున్నది.

ఈ పనికి సంబంధించిన అయ్యే వ్యయము మొత్తమును 2020-2021 Budget లో రూ.10,00,000/- పొందుపరచటం మరియు కౌన్సిల్ వారి ఆమోదం పొందటం జరిగింది.

ఈ మొత్తం వ్యయము నెలకు సుమారు రూ.58,025/- వరకు అయ్యే అవకాశము ఉన్నందున ఈ పని యొక్క ప్రాధాన్యత దృష్ట్యా సదరు పని నిమిత్తముగా అగు వ్యయమును M/s.Cache Peripherals, సికింద్రాబాద్ వారికి క్రొత్త టెండరు ప్రక్రియ ఖరారు మరియు అమలు తేది వరకు చెల్లించు నిమిత్తం సదరు మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుంచి కేటాయించుటకు గాను స్థాయీ సంఘం వారి ఆమోదం కోరుతూ వ్రాసిన ఆఫీస్ వారి సూచన చదవడమైనది.

(Rc.Voice/5876/01)

3/136- కోవిడ్-19 భారతదేశం మొత్తము మరియు ప్రపంచం మొత్తము వ్యాపించినందున ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు కేంద్ర ప్రభుత్వము ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించియున్నారు. సదరు ఆదేశముల ప్రకారం విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 64 శానిటరీ డివిజన్ల యందు కరోనా-19 నియంత్రణ చర్యలు తీసుకొనబడినవి. సదరు నియంత్రణ చర్యలలో భాగముగా శానిటరీ డివిజన్ల యందు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించి సున్నం చల్లించటం, వర్కర్లకు కొబ్బరి చీపుళ్ళు, రేడియం జాకెట్లు, గ్లౌజులు మరియు మాస్కులు వగైరాల కొరకు నామినేషన్ పద్ధతిపై కొనుగోలు చేయడమైనది. సమయం లేనందున అత్యవసరమైనందున ఎటువంటి టెండర్లు మరియు కొటేషన్లు పిలువకుండా మెస్సర్స్ లక్ష్మీ ఎంటర్ ప్రైజెస్, పాలకొల్లు వారి నుండి కొనుగోలు చేయడమైనది. వారి వివరములు ఈ దిగువన పేర్కొనబడినవి.

| వరుస నెం. | వివరములు | ఫరం పేరు | చెల్లించిన మొత్తము రూ.లు. | ఓచరు నెం. |
|---|---|---|---|---|
| 1 | స్టోన్ పౌడర్ కొనుగోలు చేయుట 230 కేజీలు ఎఫ్1-108363/2020 | మెస్సర్స్ లక్ష్మీ ఎంటర్ ప్రైజెస్ పాలకొల్లు | రూ.4,83,000 లు | PD 219 8/2020 |
| 2 | కన్సర్వేన్సీ ఆర్టికల్స్ కొనుగోలు, బ్లీచింగ్ పౌడర్, సున్నం, కొబ్బరి చీపుళ్ళు ఎఫ్1-108808/2020 | మెస్సర్స్ లక్ష్మీ ఎంటర్ ప్రైజెస్ పాలకొల్లు | రూ.4,33,434 లు | PD 216 8/2020 |
| 3 | గ్లౌజులు, ఫినాయల్, రేడియం జాకెట్లు కొనుగోళ్ళు ఎఫ్1-108537/2020 | మెస్సర్స్ లక్ష్మీ ఎంటర్ ప్రైజెస్ పాలకొల్లు | రూ.4,90,150 లు | PD 217 8/2020 |
| 4 | సున్నం కొనుగోళ్ళు ఎఫ్1-108333/2020 | మెస్సర్స్ లక్ష్మీ ఎంటర్ ప్రైజెస్ పాలకొల్లు | రూ.4,83,000 లు | PD 218 8/2020 |

సదరు పైన పేర్కొనబడిన బిల్లులను కాంట్రాక్టరు అయిన మెస్సర్స్ లక్ష్మీ ఎంటర్ ప్రైజెస్ పాలకొల్లు వారికి రూ.18,90,584/-లు చెల్లించడం కూడా జరిగినది. సదరు ఆఫీస్ వారు తీసుకున్న చర్యను క్రమబద్దీకరించవలసినదిగా (ర్యాటిపై) స్థాయీ సంఘము వారిని కోరుచున్న ఆఫీస్ సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎఫ్1-108363/2020)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు,
,, నోటీసు బోర్డునకు.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్,
కృష్ణా, వారికి.

**తేది.**22-01-2021

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.22-01-2021 శుక్రవారం ఉదయం గం.11-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

ది.22-01-2021 శుక్రవారం ఉదయం గం.11-00 లకు జరిగిన
స్థాయీ సంఘం వారి సమావేశపు తీర్మానములు

| | |
|---|---|
| 1/134 | ఆమోదించడమైనది. |
| 2/135 | ఆమోదించడమైనది. |
| 3/136 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ,
మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.